

# కవిత 2008

సాహితీమిత్రులు

విజయవాడ

# కవిత - 2008

సంపాదకులు

**డా॥ పాపినేని శివశంకర్**

**దర్భశయనం శ్రీనివాసాచార్య**

సాహితీమిత్రులు
విజయవాడ.

# KAVITHA - 2008

A Collection of Poems of the Year 2008

Editors : Dr.Papineni Sivasankar
Darbhasayanam Srinivasacharya

*Released By* : **Seelaa Veerraju**

1 May 2009 at Vijayawada

*First Edition*
May 2009

*Cover Design*
A. GIRIDHAR

*Published by*
**SAHITI MITRULU** - VIJAYAWADA
28-10-26/1, opp. Maszid, Arundalpet,
Karlmarx Road, VIJAYAWADA - 520 002
Ph. : 0866 2433359, Cell : 9490634849

*For Copies*
**Navodaya Publishers**
Karl Marx Road, Vijayawada - 2
Ph. 0866 2573500

**Navodaya Book House**
Kachiguda, Hyderabad

**Prajasakti Book House,**
Chikkadapally, Hyd, and its branches in A.P.

*D.T.P. & Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

Rs.: **100**
**$** : **9**

## 90 కవితలూ ఇలా....


మా కృషిలో ఐదవ మజిలీ

సంపాదక వాక్యం

| | | |
|---|---|---|
| యుద్ధ చంద్రుడు | 11 | శివసాగర్ |
| ఎస్.ఒ.ఎస్. ప్రార్థన | 12 | కొండెపోగు డేవిడ్ లివింగ్‌స్టన్ |
| ఆస్మాన్‌కి కబూతర్ | 13 | రహమతుల్లా |
| దుఃఖ సమయం | 14 | సిహెచ్.వి. రత్నమాల |
| మెడలో ప్రత్తిపువ్వు | 15 | తుల్లిమల్లి విల్సన్ సుధాకర్ |
| అనంత ఆకాశం | 17 | కొలకలూరి ఇనాక్ |
| నెమిలీకల పద్యం | 18 | దాసరాజు రామారావు |
| సముద్రంలా చందమామ | 20 | విమల |
| రోజూ చూచిన గోడలే | 21 | అరసవిల్లి కృష్ణ |
| నక్కో రో బహెనా | 23 | స్కై బాబా |
| నీవెవరు | 25 | సాజిదా సికిందర్ |
| హా! హతవిధీ... | 26 | పక్కి రవీంద్రనాథ్ |
| ఇక్కడ ఆత్మ గౌరవం సూర్యోదయానికి ముందే | 27 | కత్తి పద్మారావు |
| అనగనగా... వొక కతల సందమామ | 29 | గంటేడ గౌరునాయుడు |
| ఈ మేఘాలేమిటో | 31 | ముకుంద రామారావు |
| పొలాల తలాపిన... | 32 | ఎమ్వీ రామిరెడ్డి |
| స్త్రీలు | 34 | అయిల సైదాచారి |
| సత్యాగ్రహం | 37 | ఆదూరి సత్యవతీదేవి |
| 'చే' | 38 | నన్నపనేని రవి |
| ఏకవచనం | 39 | కొప్పర్తి |
| మృత్యువు వాకిట్లో | 41 | బండ్ల మాధవరావు |
| మనం లేకపోతే | 43 | శివారెడ్డి |
| సమయం | 44 | నందిని సిధారెడ్డి |
| ప్రపంచమొక గ్రామం ! | 46 | ఛాయరాజ్ |
| పల్లె గోరింటాకు | 48 | జూలూరు గౌరీశంకర్ |
| పనిమంతుడు | 50 | శిఖామణి |
| రెండు బొమ్మల దేశం ! | 52 | సతీష్ చందర్ |

| | | |
|---|---|---|
| కొత్తగా | 54 | ఆశారాజు |
| నిశ్శబ్దం నీకూ నాకూ మధ్య | 56 | వైదేహి శశిధర్ |
| స్థలము...కాలము.. మరియు దేహము | 57 | భగవంతం |
| పాపికొండలు | 59 | అన్నవరం దేవేందర్ |
| పెన్జీకటి కావల | 61 | కోసూరి రవికుమార్ |
| ప్రకటన | 63 | విజయచంద్ర |
| అనూరాధ అను ఆమె గురించి... | 64 | వరవరరావు |
| నీడల మాటు | 66 | సుజాత పట్వారి |
| దాంపత్యం అలియాస్ పరస్పరహననం | 67 | ఘంటశాల నిర్మల |
| కొన్ని ఆగంతక విశ్వాసాలు | 68 | అరుణ్ బవేరా |
| మూలాలు చిన్నవైనా | 70 | సి. నారాయణరెడ్డి |
| కొండవాలు సందడి | 71 | యాకూబ్ |
| అరుగు | 72 | భగ్వాన్ |
| ఒకటి రెండు మూడు.. | 73 | జ్వాలాముఖి |
| చినుకు | 75 | యం.డి. యాకూబ్ పాషా |
| నేను నేనులుగా | 76 | దేవరాజు మహారాజు |
| కవిత్వంలానే | 78 | కె.ఎస్. రమణ |
| పాసివ్ వాయిస్ | 79 | తైదల అంజయ్య |
| వైరుధ్యం | 81 | ఎస్వీ సత్యనారాయణ |
| మా పందిట్లో గుల్మొల చెట్టుండేది | 82 | చిత్తలూరి సత్యనారాయణ |
| నోవా గోవా... | 84 | ఎన్. గోపి |
| లక్ష్మణరేఖ | 85 | ఈతకోట సుబ్బారావు |
| పక్షుల కిటికీ | 87 | బెల్లి యాదయ్య |
| మహిమ | 90 | దాట్ల దేవదానం రాజు |
| రెక్కల యానం | 91 | యం.కె. సుగమ్ బాబు |
| రిస్క్... తీసుకుంటాను | 93 | కొండేపూడి నిర్మల |
| నగరజీవితమూ - శిరచ్ఛేదిత స్వప్నాలూ | 96 | కోడూరి విజయకుమార్ |
| సినుకుపూల సీరె సుట్టవా | 98 | జూపాక సుభద్ర |
| పాటను సకలశక్తితో విన్నప్పుడు | 99 | రమణ జీవి |
| పునర్గానం | 101 | నామాడి శ్రీధర్ |
| ఫకీరు | 102 | పాలపర్తి ఇంద్రాణి |
| రెక్కలు | 103 | పి. శ్రీనివాస్ గౌడ్ |

| | | |
|---|---|---|
| మట్టి పరిగె | 105 | విద్యాసాగర్ |
| స్లీప్‌లెస్ ఇన్ స్టూడియో | 107 | అరుణ్ సాగర్ |
| అవిద్య | 108 | సుంకిరెడ్డి నారాయణరెడ్డి |
| ఫ్రెండ్‌షిప్ | 110 | ప్రసాదమూర్తి |
| ష్ దిగులు పాప నిద్ర పోతోంది | 112 | హెచ్చార్కె |
| మైసూర్ వెన్నెల | 113 | బెల్లంకొండ రవికాంత్ |
| విడిచివచ్చిన పేగు | 115 | ఎండ్లూరి సుధాకర్ |
| ప్రాణదీపం | 116 | కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి |
| దిగంబరం | 118 | దర్భశయనం శ్రీనివాసాచార్య |
| బిచ్చగాని విగ్రహం | 121 | కొత్తపల్లి సత్యశ్రీమన్నారాయణ |
| మనిషి ఓ భిక్షా పాత్ర | 123 | వఝల శివకుమార్ |
| తెలిసి తెలిసీ... | 125 | పెన్నా శివరామకృష్ణ |
| పలుగూ పారా ఎర్రమట్టీ | 126 | కందుకూరి శ్రీరాములు |
| నో మోర్ టియర్స్ | 128 | ప్రశాంత్ |
| కొత్తవాళ్ళు | 130 | పలమనేరు బాలాజి |
| వజ్రకిరీటం వర్షం | 131 | పెరుగు రామకృష్ణ |
| దుక్కి | 132 | చింతా అప్పలనాయుడు |
| నమ్మండి... | 134 | ఖదీర్ |
| దేవుడు | 135 | దీవి సుబ్బారావు |
| స్మైల్ | 137 | మో |
| రాత్రి | 138 | సి.హెచ్. మధు |
| శాంతి నెలవంక | 140 | దిలావర్ |
| మీకు దగ్గర్లోనే | 142 | కె. ఆంజనేయకుమార్ |
| రాలేదు | 144 | అఫ్సర్ |
| అవ్యక్తం | 146 | పాపినేని శివశంకర్ |
| వాళ్ళు వెళ్ళిపోయారు | 148 | జూకంటి జగన్నాథం |
| వెన్నెల మీద నిప్పుల వాన | 151 | అద్దేపల్లి రామమోహనరావు |
| నీడతో కరచాలనం... | 153 | గూటం స్వామి |
| వస్తువూ-కాంక్షా : తత్పర్యవసానమూ... | 154 | సీతారాం |
| రెండు చేతులు | 155 | రామా చంద్రమౌళి |
| జీవన నౌక | 157 | ఆవంత్స సోమసుందర్ |

# కవిత 2008 : మా కృషిలో ఐదవ మజిలీ

అసంఖ్యాకంగా, అనునిత్యం వెలువడుతున్న కవితల నుండి... మా ప్రమాణాల మేరకు ఆ సంవత్సరంలో అచ్చయినవాటిని పరిశోధనాత్మకంగా ఎన్నిక చేయడంలో మా సంపాదకులు రమామరి తొంభైమందిని మాత్రమే గ్రహించగలుగుతున్నారు. ఈ సంఖ్య వందకు పెరిగితే సంతోషం.

సహస్ర చంద్ర దర్శనం చేసిన వారి మొదలుకుని నూనూగు మీసాల వారి వరకూ... అందరూ ఉంటున్నారు. ఎంత చేసినా ఈ కృషి సమగ్రం కాదు.

ఆకాశంలో సగం అవనికి భారమైన సందర్భాలున్నాయేమోకాని... అక్షరానికి భారం కాదు. రచయిత్రుల రచనలు సంఖ్యాపరంగా తక్కువగా ఉంటున్నాయి.

అపార ప్రతిభావంతంగా సంగీతంలో, టివి షోలలో ఎందరెందరో విదుషీమణులను చూస్తున్నాం. చదువుకుంటున్న మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఎమ్‌సెట్ –ఇంజనీరింగ్ – మెడిసిన్ చదువులే పరమావధిగా మారిన వేళ మామూలు పాఠకులు తగ్గుతున్నారు. తల్లిదండ్రులు వాళ్ళని చదివించటంలో అలసిపోతున్నారు. పోటీ చదువుల్లో, టివి. లముందు పొద్దు తెల్లారుతుంది.

కాలంతోపాటు సమస్యలు పెరుగుతున్నాయి. సమస్యల్నిబట్టి స్పందనలు, ప్రతిస్పందనలు ఉంటాయి... కానీ కవితాత్మకంగా మనస్సును తాకేటట్లు పాఠకులతో పంచుకోవటం జరగడం లేదని నమ్ముతున్నాం. మహిళల కలం, గళం మరింతగా వికసించాలని ఆశిస్తున్నాము.

ఎంత జల్లెడ వేసినా మా కంటికి, మా సంపాదకుల కంటికి కనబడకుండా ఏ మారుమూలో అచ్చయిన, అచ్చమైన, స్వచ్ఛమైన గొంతులుండవచ్చు. కవితాభిమానులు వాటిని మాకు సూచించి, నకలు ప్రతి పంపించిన ప్రామాణికతనుబట్టి స్థానం కల్పిస్తాం. తీరుబడి తక్కువైన కవితాభిమానులకు వారు చదవదగిన కవిత్వం ఇదీ... ఇక్కడ... అని చెప్పేందుకే ఈ కృషి. ఈ కృషి నిరాటంకంగా సాగాలంటే మా లక్ష్యం కొంతమేరకయినా సిద్ధించాలంటే పాఠకులు సహకరించాలి. ఎప్పటికప్పుడు సూచనలందించాలి. నిర్మొహమాటంగా, సంయమనంతో ప్రతి ఒక్కరు సహకరిస్తారని ఆశిస్తున్నాం.

చివరి మాటగా పునరుక్తి దోషం ఉన్నా నిత్యజీవితంలో ఎన్నో సందర్భాలు, ఎన్నో ఘర్షణలు, మొర ఎవరు వినేదంటూ ఆక్రోశించే క్షణాలు, యుగాలు, ప్రలోభాలూ, ఆకర్షణలూ, అబద్ధాలూ, మాటకందని హింస, భంగపాట్లు, అవమానాలు, అసమానతలు ఎన్నెన్నో... మరొకసారి గుర్తుచేయవలసొస్తుంది.

అన్నివేళల్లో అక్షరమే ఆసరా... అక్షరమే అణ్వాయుధం... అక్షరమే ఊరట... అందుకనే.... అక్షరమాలలతో 'కవిత' అలంకరణ కలకాలం సాగాలని...

విశ్వేశ్వరరావు

# తెలిసి కవిత్వచింతన

తెలిసి రామచింతన చెయ్యమన్నాడు త్యాగరాజు. కవిత్వ చింతన కూడా అంతే. ఏమి రాస్తున్నారో ఎట్లా రాస్తున్నారో తెలిసి తెలిసి రాసేవాళ్లు తక్కువ. అధునిక కవిత్వంలో ఎంతకాడికి వస్తువు గురించి వల్లమాలిన చర్చలే తప్ప రూపం గురించి విశ్లేషణలు తక్కువ. అందులోను భాషగురించి మరీ చిన్నచూపు. అందువల్ల ఔత్సాహికులే కాదు, చానా కాలంగా రాస్తున్న వాళ్ల కవిత్వంలోను శబ్దస్వరూపం, అర్థం సరిగ్గా గమనించకపోవటం, సంధి సమాసాల సంగతి తెలియకపోవటం, వాక్యాల్లో అన్వయలోపం– ఇటువంటి ప్రాథమికమైన తప్పులు దొర్లుతున్నాయి. విమర్శకులకేమో విషయంమీదే దృష్టి. పెద్ద కవులు చానా మందికి పీఠికలమీదే దృష్టి. కనుక చెప్పటం, నేర్చుకోవటం తగ్గిపోయినయ్యి.

భాషంటే కేవలం ఒక భావానికి మాధ్యమమేనా? ఒక నోటినుంచి మరొక చెవికి, ఒక కలం నుంచి మరొక కంటికి అక్షరాలను అందించే ఆధారమేనా? కాదనుకుంటా. ఒక జాతి ఉనికి నుంచి, మనికి నుంచి వ్యక్తికందిన జీవసంపదను ఇతరులకు పంచే పళ్లెం కూడా.

సంస్కృతికి ఆకరం భాష, ఆకారం భాష.

ఏదో ఒక ఆవేశంలో, ఒక ప్రత్యేకసందర్భంలో మహాకవి అంటే అని ఉండొచ్చు, వ్యాకరణాలు సంకెళ్లని, నిఘంటువులు శ్మశానాలని, ఛందస్సులు సర్పపరిష్వంగాలని. ఆ మాటల్ని అచ్చు గుద్దినట్టు, సందర్భరహితంగా తీసుకొని దారితప్పిన కవులున్నారు. అన్నీ తెలుసుకొన్న తర్వాత వాటి పరిమితిని బట్టి తిరస్కరించటం వేరు. వాటి జోలికే పోకుండా గుడ్డిగా వ్యతిరేకించటం వేరు.

ప్రజల వాడుకలో సహజసిద్ధమైన వ్యాకరణం ఉంటుంది. అది అందరికీ అంతో ఇంతో అబ్బుతుంది. అయితే ఆ అబ్బినదాని తీరుతెన్నులు సాహిత్యకారులు పరికించుకోవాలి. కానప్పుడు ఒత్తులు, ఒద్దిక లేని మాటలు, కుదరని సంధులు, చెవికింపుగా లేని విరుద్ధ సమాసాలు, వాక్యనిర్మాణ దోషాలు– ఎన్నో దొర్లుతాయి. అటువంటివి సవరించుకోవటానికి వ్యాకరణం పనికొస్తుంది. అట్లాగే శబ్దార్థస్వరూపం తెలుసుకోవటానికి నిఘంటువు సాయపడుతుంది. అయితే

వ్యాకరణం, అచ్చమైన వాడుక సంఘర్షించిన చోట ఏది సహజమో, సజీవమో దానికే మన మొగ్గు. వ్యాకరణానికి జీవద్భాషని తాకట్టు పెట్టనక్కర్లేదు.

నేటికవులు రెండురకాల భాషల్ని ఆకళించుకోవాలి. ఒకటి తల్లి భాష. రెండోది సాహిత్యభాష. తల్లి ఒడిలో, పల్లె బడిలో, సమూహాల, ప్రాంతాల నానుడిలో తరతరాలుగా అల్లుకుపోయిన సజీవభాషని, లేదా జానపదాల పలుకుబడిని కవులు తవ్వి తవ్వి తలకెత్తుకోవాల్సిందే. సొంతభాషని ఎంతగా లీనం చేసుకుంటే ఆ కవి కవిత్వం అంత నిసర్గంగా ఉంటది. ఏది సొంత భాషో, ఎందులో తన గొంతు బలంగా పలుకుతుందో ప్రతి కవీ తేల్చుకోవాల్సిందే. ఇక రెండోది– ఉత్తమరచనలు చదివేకొద్దీ మన భాషాసంపద పెరుగుతుంది. వ్యక్తీకరణ నైపుణ్యాలు అలవడతాయి. భారతభాగవతాలు మొదలు, అన్నమయ్య, వేమనల మీదగా అమృతం కురిసిన రాత్రి దాక ఎంత పొలమైనా తిరగొచ్చు. ఇతరప్రక్రియల గురించీ కవులు తెలుసుకోవాలి. ఇతరభాషల కవిత్వమూ అధ్యయనం చెయ్యాలి.

మహాకవులు తమభాషని, భాషణాన్ని తాము సృష్టించుకొంటారు. మాటకి మాట అంటుగట్టి కొత్త మొలకలు మొలిపిస్తారు. మాటలు మట్టిముద్దలుగా అంతకుమునుపు మనం చూడని కొత్తబొమ్మలు చేస్తారు. వన్నెవన్నెల భావచిత్రాలు గీస్తారు. పాతమూసలు బద్దలుగొట్టి, కొత్త అభివ్యక్తి సాధిస్తారు. అది వారి ప్రత్యేకశైలిగా స్థిరపడుతుంది. మళ్లీ సరికొత్త వస్తువిన్యాసం కోసం తమ పాత శైలిని తామే చెరిపేసుకుంటారు. అవన్నీ అధ్యయనం చేస్తుంటే మన శైలిని మనమెట్లా రూపొందించుకోవాలో తెలుస్తుంది.

తమ రచనలు తప్ప ఇంకెవ్వరివీ ఎప్పుడూ చదవకుండా హాయిగా రాసేసే వాళ్లున్నారు మన తరంలో. చదివితే ఇతరుల ముద్రలేవో తమమీద పడిపోతాయని వాళ్లు కుంటిసాకులు చెపుతారు. నిజానికి ఎంతో సాహిత్యం చదివి శక్తిమంతులైన వాళ్ల ప్రభావమే పాఠకులమీద పడుతుంది గాని, ఏమీ చదవని వాళ్ల ప్రభావం చివరికి వాళ్లమీద కూడా మిగలదు. ఎన్ని రచనలు చేసినా అవి మఖలో పుట్టి పుబ్బలో మాడిపోతాయి. కవిత్వం గొంగళి వేసిన చోటే ఉంటది.

మంచి కవిత్వం ఒకప్పుడు అనుకోకుండా రావచ్చు. కాని గొప్ప కవిత్వం గొప్ప అధ్యయనంతోనే వస్తుంది. అది మన బ్రతుకుటెడారిలో మంచినీటి చెలమ. సమాజారణ్యంలో మంచిమనిషి చెలిమి.

–పాపినేని

గుంటూరు,
20.04.2008

**యుద్ధ చంద్రుడు** v శివసాగర్

ఆకాశం అస్తిపంజరం మెడకు
వేలాడుతున్న యుద్ధ చంద్రుడు
వాడి ఒళ్ళంతా అణుబాంబులే
వాడి కళ్ళలో కసాయితనం కోరలు
పెంటగన్ పెను కంకాళం మీద
న్యాయమూర్తిగా కూర్చొని
వాడు కొన్ని దేశాలకు ఉరిశిక్ష విధిస్తాడు
వాడికి లేదు పౌర్ణమి.
ఉన్నదంతా అమావాస్యే !

(Janetallfs రాసిన Warmoon కవిత స్ఫూర్తితో)

*'వార్త' ఆదివారం, 6 జనవరి 2008*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=827**

* * *

**Read other books of Sahiti Mitrulu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=56**